ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 12.06.2024 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఇతర మంత్రి వర్గ సహచరులు కూడా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు.
2. 18వ లోక్ సభ తొలి సమావేశం ఈనెల 24వ తేదీన ప్రారంభమవుతుంది.
3. పౌరుల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.
4. ఒడిస్సా నూతన ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాజీ ఈరోజు బాధ్యతలు చేపడతారు.

**CM-SWORN-IN**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణాజిల్లా కేసరపల్లి ఐటి పార్క్ వద్ద జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఈ ఉదయం 11:30 గంటలకు ఆయన చేత ప్రమాణం చేయించారు. చంద్రబాబు నాయుడుతో పాటు 24 మంది కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తున్నారు. వారిలో జనసేన పార్టీకి చెందిన ముగ్గురు, భారతీయ జనతా పార్టీకి చెందిన ఒకరు మంత్రులుగా ప్రమాణం చేస్తున్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు కే పవన్ కళ్యాణ్ , టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , బిజెపి సీనియర్ నాయకుడు సత్యకుమార్ యాదవ్ మొదలైన వారు ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా , కేంద్ర ఆరోగ్య మంత్రి , బిజెపి పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా , కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గట్కరి , కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి , కేంద్ర మంత్రులు, ఎన్డీఏ మిత్రపక్ష నాయకులైన చిరాగ్ పాశ్వాన్ రామదాస్ అ థవాలే, జితన్ రాం మాంఝీ, అనుప్రియ పటేల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ , తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పనీర్ సెల్వం , సినీ నటులు చిరంజీవి , రజనీకాంత్, సింగపూర్ , జపాన్ , సౌత్ కొరియా , ఆస్ట్రేలియా , ఫ్రాన్స్ దౌత్యవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

NSD

## PARLIAMENT SESSION

18వ లో క్ స భ తొలి సమావేశం ఈనెల 24వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ సమావేశం సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం , స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతి ప్రసంగం, చర్చ ఉంటాయి. ఇది ఇలా ఉండగా రాజ్యసభ 264 వ సమావేశం ఈనెల 27వ తేదీన ప్రారంభమవుతుంది. పార్లమెంట్ సమావేశాలు వచ్చే నెల మూడో తేదీన ముగుస్తాయి. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ విషయం తెలియజేస్తూ ... దేశ ప్రజలు తమ తీర్పు ఇచ్చారని , ఇక దేశ సేవ చేయడమే తమ కర్తవ్యమని చెప్పారు . 140 కోట్ల మంది భారతీయుల ఆశయాల గురించి చర్చించి , చర్యలు తీసుకుని నెరవేర్చేందుకు పార్లమెంట్ అత్యుత్తమమైన వేదిక అని ఆయన అన్నారు.

NSD

### PM-YOGA

రానున్న యోగా దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ తన సామాజిక మాధ్యమ వేదికలో వృక్షాసన యోగా వీడియోను పంచుకున్నారు. వృక్షాసనం శారీరక సమతుల్యత, స్థిరత్వం లభించడంతో పాటు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఈరోజు సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. NSD

**TELANGANA-HORTICULTURE**

2047 నాటికి దేశం 30 లక్షల కోట్ల డాలర్ల స్థూల దేశీయోత్పత్తికి ఎదగడానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కోరారు. సహజ , సేంద్రియ వ్యవసాయానికి ప్రభుత్వం మరింత సహకారం అందిస్తుందని చెప్పారు. నిన్న సిద్దిపేట జిల్లా ములుగులో జరిగిన కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవంలో గవర్నర్ మాట్లాడుతూ ... దేశంలోని 70 శాతానికి పైగా గ్రామీణులకు వ్యవసాయం ప్రధాన ఆదాయ వనరుగా ఉందని, 82 శాతానికి పైగా మంది చిన్న, సన్నకారు రైతులేనని, వ్యవసాయంతో పాటు ఉద్యాన, అటవీ రంగాలకు ప్రాధాన్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి గవర్నర్ ప్రస్తావించారు.

NSD

**UNSG-CONDOLENCE**

మలావి ఉపాధ్యక్షుడు సాల్లోస్ చిలిమా , మరో 9 మంది విమాన ప్రమాదంలో మరణించడం పట్ల ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం అత్యంత దురదృష్టకరమని ఉన్నత కార్యదర్శి అన్నట్టుగా యునైటెడ్ నేషన్స్ ఉప ప్రతినిధి తెలియజేశారు . మలావి ఉపాధ్యక్షుడు , ఉన్నతాధికారులు వాతావరణం బాగాలేని కారణంగా విమానం అడవిలో కూలిపోవడంతో మరణించారు.

NSD

**NIRMALA-CHARGE**

నిర్మల సీతారామన్ కేంద్ర ఆర్థిక , కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు . అనంతరం ఆమె మాట్లాడుతూ ... మరోసారి తనకు ఆర్థిక మంత్రిగా పనిచేసేందుకు అవకాశం లభించిందనీ, గత పదేళ్ళలో దేశంలో పటిష్టమైన నాయకత్వం , అభివృద్ధికి అనుకూలమైన పరిపాలన కారణంగా వివిధ రంగాల్లో పరివర్తన రావడంతో పాటు బలమైన అర్థి క వ్యవస్థ

ఏర్పడిందని ఆమె అన్నారు. పౌరులకు జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని , 2014 నుంచి చేపట్టిన సంస్కరణలను కొనసాగించి వాటి వల్ల మరింత స్థూల ఆర్థిక స్థిరత్వం , పెరుగుదల సాధిస్తామని నిర్మల సీతారామన్ అన్నారు . భౌగోళికంగా అనేక సవాళ్లు ఉన్నప్పటికీ మన దేశం వృద్ధి సాధిస్తుందని అంటూ భారత వ్యవస్థకు సమీప భవిష్యత్తులో ఎంతో ఆశాజనకమైన ఆర్థిక సూచన చేస్తున్నారని గుర్తు చేశారు.

NSD

**NITIN GADKARI-ASSUMED CHARGE**

రోడ్డు, రవాణా హైవేల మంత్రి నితిన్ గడ్కరి ఈ రోజు మంత్రిత్వ శాఖ బాధ్యతలు చేపట్టారు . నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడవసారి ఏర్పాటైన ప్రభుత్వంలో తనకి మరోసారి పదవి బాధ్యతలు ఇచ్చినందుకు ఆయన ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు . భారత్ లో నరేంద్ర మోడీ దార్శనీక నాయకత్వంలో ప్రపంచ స్థాయి , ఆధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నితిన్ గడ్కరి తెలియజేశారు. రోడ్డు, రవాణా హైవేల శాఖ సహాయ మంత్రులు అజయ్ టంటా, హర్ష మల్హోత్రా కూడా బాధ్యతలు చేపట్టారు.

NSD

**ODISSA CM:**

ఒడిస్సాలో బిజెపి నాయకుడు మోహన్ చరణ్ మాజీ ఈజు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారు. శాసనసభాపక్ష నేతగా ఆయనను నిన్న ఎన్నుకున్నారు. పార్టీ నియమించిన కేంద్ర పరిశీలకులు భూపేందర్ యాదవ్ , రాజ్ నాథ్ సింగ్, బిజెపి శాసనసభ్యులతో చర్చల అనంతరం ఈ విషయం ప్రకటించారు . నూతన ముఖ్యమంత్రి , మంత్రివర్గ సహచరులు ఈ సాయంత్రం భువనేశ్వర్ లోని జనతా మైదానంలో ప్రమాణ స్వీకారం చేస్తారు . ఒడిశాలో నవీన్ పట్నాయక్ పార్టీ ఓటమి తర్వాత తొలిసారిగా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడి, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రులు జువల్ ఓరమ్, అశ్విని వైష్ణవ్ , బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి

హాజరవుతారు. 52 సంవత్సరాల మాఝి ఒడిషాలోని keonjhar నుంచి నాలుగు సార్లు MLA గా 2000, 2004, 2019 2024 సంవత్సరాలలో ఎన్నికయ్యారు. నేతగా ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ మాఝీ... మొదటిసారి అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రజల ఆశయాలు నెరవేర్చేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తుందని చెప్పారు. BJP ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను కూడా ఎంపిక చేసింది. BJP నాయకులు కనక్ వర్ధన్ సింగ్ దియో, ప్రవాతి పరిద లను ఉప ముఖ్యమంత్రులుగా ఎంపిక చేశారు. సింగ్ దియో ఆరుసార్లు MLA, మంత్రిగా, Parida తొలిసారిగా శాసనసభకి ఎన్నికయ్యారు.

NSD

**MUIZZU-INDIA VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ లో జరిపిన పర్యటన విజయవంతం కావడం పట్ల మాల్దీవ్స్ అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ముయిజ్జు సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక మీడియాతో ముయిజ్జు మాట్లాడుతూ .... ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించడం పట్ల ముయుజ్జు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల వల్ల మాల్దీవుల కు లాభం జరుగుతుందని అన్నా రు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన తర్వాత భారత విదేశాంగ మంత్రి, డా. జైశంకర్ తో భేటి సంతృప్తికరంగా జరిగిందని అన్నారు. ఈ సమావేశం లో ద్వైపాక్షిక సహకారం , ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక సంబంధాలను బలోపేతం చే యడం, వివిధ రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై ఇరువురు ప్రధానంగా చర్చించారు.

NSD

**IMD:**

హిమాచల్ ప్రదేశ్ , జమ్మూ, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, హర్యానా, ఢిల్లీతో సహా ఉత్తర భారతదేశంలో రాబోయే నాలుగు రోజుల పాటు వేడిగాలులు, తీవ్రమైన ఎండల నేపథ్యంలో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ , బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే రెండు , మూడు నాలుగు రోజుల పాటు తీవ్రమైన వేడి గాలులు ఉంటాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు ఒకటి, రెండు రోజుల్లో తెలంగాణ,

ఛత్తీస్‌గఢ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**ANKIT : SAPNA DP-I 12.06.2024**

**CM-SWORN-IN**

Telugu Desam Party Chief Nara Chandrababu Naidu was sworn-in as Chief Minister of Andhra Pradesh by Governor S Abdul Nazeer at 11:27 am at the Kesarapalli IT Park in Krishna District. Along with him 24 newly elected members including three from the Jana Sena party and one from the Bharatiya Janata Party are taking oath as Ministers in the council of ministers. Among the notable names who were administered oath are Jana Sena Party Chief K Pawan Kalyan, TDP General Secretary Nara Lokesh and senior BJP leader Satya Kumar Yadav. Prime Minister Narendra Modi attended the event as the Chief Guest. Other dignitaries who attended the event include Union Home Minister Amit Shah, Union Health Minister and BJP Party President JP Nadda, Union Minister for Road Transport and Senior BJP leader Nithin Gadkari, Union Minister for Coal and Mines Kishan Reddy, Union Ministers and NDA allies Chirag Paswan, Ramdas Athawale, Jithin Manjhi, Anupriya Patel, Maharashtra Chief Minister Eknath Shinde, Madhya Pradesh Chief Minister Mohan Yadav, Former Vice President of India M Venkaiah Naidu, Former Chief Justice of India NV Ramana, Former Chief Minister of Tamil Nadu S Paneeselavan and movies stars Chiranjeevi and Rajnikanth. Diplomats from Singapore, Japan, South Korea, Australia and France also attended the event.

**<><><>ALLU MURALI/VIJAYWADA/MAIL/1153 HRS.**

**ANKIT DP-I 12.06.2024**

**PARLIAMENT SESSION**

First Session of 18th Lok Sabha will be convened from $24^{th}$ of this month. During the session, oath and affirmation of newly elected Members, Election of Speaker, President’s Address and discussion will be held. While, 264th Session of Rajya Sabha will be commenced on $27^{th}$ of this month and the upcoming Parliament Session will conclude on $3^{rd}$ of next month. Union Parliamentary Affairs Minister Kiren Rijiju said, people of the country have decided and now it is our duty to serve the nation. He said, Parliament is the perfect platform to discuss, debate and deliver to fulfil the aspirations

of 140 crore Indians.

**<><><> Diwakar/Bhupendra/1023**

**ANKIT DP-I 12.06.2024**
**NITIN GADKARI-ASSUMED CHARGE**
Road Transport and Highways Minister Nitin Gadkari assumed office today. On the occasion, Mr. Gadkari conveyed his heartfelt gratitude to Prime Minister Narendra Modi for reassigning him this role in Modi 3.0. He further remarked that India will be equipped with world-class, modern infrastructure at an accelerated pace under Mr Modi's visionary leadership.
Ministers of State for Road Transport and Highways Ajay Tamta and Harsh Malhotra also took charge alongside.
**><>ARPITA/0931**
**ANKIT DP-I 12.06.2024**

**PM-YOGA**

Prime Minister Narendra Modi has shared Vrikshasana yoga video on his social media account describing benefits of this Asana in view of the upcoming Yoga Day. In a social media post today, Mr. Modi said, Vrikshasana or the tree pose has several benefits including helping improve balance and posture.
**<><><>Bhupendra/1021**

**PKG:DIVYA MP-I 12.06.2024**
**TELANGANA-HORTICULTURE**
Telangana Governor C P Radhakrishnan has said the country has ample opportunities to grow to a gross domestic product of 30 trillion dollars by 2047, and asked the youth to play a major role in making the country a developed one. He said the government will provide more support to natural and organic agriculture for further growth. Delivering the third convocation address at the Konda Laxman Telangana State Horticultural University held in Mulugu in Siddipet district yesterday, the Governor said, agriculture is the main source of income for over 70 percent of rural people in the country and over 82 percent are small marginal farmers. He expressed hope that the importance of horticulture and forestry sectors will increase along with agriculture. The Governor called upon the students to achieve their goals of success. The governor recalled

the Central government’s initiatives for improving farmer’s income on the occasion.

**<><>M. S. Lakshmi/Hyderabad/MAIL/0638 HRS**

**ANKIT DP-I 12.06.2024**

**NIRMALA-CHARGE**

Nirmala Sitharaman today assumed charge as the Union Minister of Finance and Corporate Affairs in New Delhi. After assuming the charge, she expressed her sincere gratitude to Prime Minister Narendra Modi for giving her the opportunity to work as the Union Finance and Corporate Affairs Minister again. She acknowledged the strong leadership and development-oriented governance in the last ten years, which have brought transformative changes across various sectors and created a robust and resilient economy. She was briefed on the ongoing policy issues by the Secretaries of the different departments of the Ministry of Finance and Corporate Affairs. She noted that the government is fully committed to ensuring Ease of Living for its citizens. She highlighted that the reforms undertaken since 2014 will continue, which will further provide macroeconomic stability and growth to economy. She commended the country's growth amidst global challenges and pointed out that there is an optimistic economic outlook for the Indian economy. She asked the Departments to keep working on NDA government's development agenda with renewed vigour and ensure responsive policymaking to achieve the Prime Minister's vision of a 'Viksit Bharat'.

**<><><>Bhupendra/1043**

**PKG:DIVYA MP-I 12.06.2024**

**ODISHA CM OATH (V/C)**

In Odisha, the swearing-in ceremony of the newly elected chief minister Mohan Charan Majhi will take place this evening at the Janata Maidan in Bhubaneswar. Mr Majhi will take oath along with two deputy chief ministers, Kanak Vardhan Singh Deo and Pravati Parida. This is the first-time, the BJP is going to form a government in the state on its own ending the long 24-year rule of Biju Janata Dal led by Naveen Patnaik. The 52-year-old Majhi was unanimously elected leader of the BJP legislature party last evening in presence of central BJP observers Union Ministers Rajnath Singh and Bhupendra Yadav. Our Bhubaneswar Correspondent reports,Prime Minister Narendra Modi, Union Home Minister Amit Shah, several other Union Ministers Jual Oram, Dharmendra Pradhan, Ashwini Vaishnaw, chief ministers of many BJP-ruled states will be attending the

swearing-in ceremony.

**(V/C-Prakash Dash)**

***Odisha is going to write a new history with the swearing-in of firebrand tribal leader Mohan Charan Majhi this evening as the first BJP chief minister of the state. Odisha Governor Raghubar Das has invited Mr Majhi to form the next government after he staked claim for the same with the support letter of 78 party MLAs and three independent legislators. He will take oath along with two deputy chief ministers, Kanak Vardhan Singh Deo, the legislator from Patnagarh and Pravati Parida, the legislator from Nimapara. Few other BJP legislators may also take oath today as ministers. The chief minister-elect Majhi is scheduled to visit the Lord Jagannath Temple at Puri before taking the oath to seek the blessings of the Lords. Elaborate security arrangements have been made at the Janata Maidan of Bhubaneswar where the swearing-in ceremony will take place at 4.55 this evening. Prime Minister Narendra Modi, several Union Ministers including Union Home Minister Amit Shah, BJD supremo and outgoing chief minister Naveen Patnaik and a galaxy of leaders and industrialists will be attending the swearing-in ceremony. Traffic restrictions have been imposed in the nearby roads of Janata Maidan from 2 this afternoon to 7 in the evening for the swearing-in ceremony.***

**<><><>Prakash Dash/Bhubaneswar/MAIL/0714 HRS.**

**ANKIT : SAPNA DP-II 12.06.2024**

**MUIZZU-INDIA VISIT**

President of Maldivian Republic, Dr Mohamed Muizzu has described his official visit to India to attend the swearing-in ceremony of Prime Minister Narendra Modi as a significant success for the Maldives. The President made these remarks while speaking to the state media of Maldives. The President expressed his delight at being invited and thanked Prime Minister Narendra Modi for the invitation. He emphasised that the strong ties between the two nations would bring prosperity to the Maldives and Maldivian citizens, and he expressed optimism for a successful bilateral relationship in the future. External Affairs Minister, Dr. Subramanyam Jaishankar paid a courtesy call on President Dr. Muizzu just hours after the swearing-in ceremony. The meeting focused on bilateral collaboration, with both the President and the Minister expressing their eagerness to strengthen the long-standing relations between the nations and cooperation in areas of shared values and mutual interest.

**<><><>DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1127 HRS.**

**ANKIT SSP-II 12.06.2024**

**UNSG-CONDOLENCE**

UN Secretary-General Antonio Guterres condoled the plane crash that killed Malawi's Vice President Saulos Chilima and nine other people. The Deputy Spokesman, Farhan Haq said that the Secretary-General was very saddened to hear of this plane crash which claimed the life of the Vice President of Malawi and many other senior Malawian officials.

<><><>**NEELAM/ IANS/1006 HRS**

**<><><>**

India Meteorological Department (IMD) has issued orange alert warning for heat wave to severe heat wave conditions over the Northern belt of India including, Himachal Pradesh, Jammu Division, Uttarakhand, Madhya Pradesh, Haryana and Delhi for next four days. Severe heat wave conditions are also likely in some parts of Gangetic West Bengal, Bihar, Jharkhand and Uttar Pradesh for the next three two four days. On Monsoon, the IMD said, conditions are favourable for further advance of Southwest Monsoon into some more parts of Telangana and Chhattisgarh during next one day.